తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం
28 జనవరి 2026

పేజీలు : 8





## డయేరియా నివారణకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలి

- ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్

వార్తా మెయిన్ పేజీలో

## తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా..




వార్తా మెయిన్ పేజీలో



## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్

**భువనగిరి, జనవరి 27(జనంసాక్షి)**

ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యండి ఇమ్రాన్ ,ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ లు కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం రోజున జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనం,భువనగిరిలో జరిగింది .ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు కల్లూరి మల్లేశం, యండి ఇమ్రాన్, ఆర్ జనార్ధన్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో సమ్మె జయప్రదం కోసం ఫిబ్రవరి 03న కార్మిక సంఘాల జిల్లా సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో సిఐటియు, ఏఐటిసియు, ఐ యన్ టి యూ సీ, ఐ ఎఫ్టీ యు , బి ఆర్ టి యు,హెచ్ ఎం ఎస్, ఇతర అన్ని కార్మిక సంఘాల మండల, జిల్లా నాయకత్వం పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు ,మాయ కృష్ణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి శోభన్ బాబు ప్రజాసంఘాల నాయకులు దయ్యాల నరసింహ, వనం రాజు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు అభివృద్ధిని గాలికొదిలేశారు..

చండూరు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఖాయం

దమ్ముంటే మళ్లీ రాజీనామా చెయ్.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కూసుకుంట్ల సవాల్

అభివృద్ధి పనులు నిలిపివేత, రోడ్డు విస్తరణలో అవినీతిపై ఆగ్రహం

చండూరు మున్సిపోల్స్‌లో 10 వార్డులు గెలిచి తీరుతామని ధీమా...

అగ్ని ప్రమాద బాధితునికి రూ.1,50,000/- సాయం

వార్తా మెయిన్ పేజీలో

## చండూరు నూతన ఎస్సైగా శివకుమార్ బాధ్యతలు



**జనవరి జనవరి 27 (జనంసాక్షి)**

చండూరు నూతన ఎస్సైగా మంగళవారం శివకుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై ఎన్. వెంకన్న గుర్రంపోడ్ కు బదిలీపై వెళ్లగా... నల్లగొండ సిసిఎస్ నుంచి శివ కుమార్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, నేరాల నియంత్రణకు తన వంతుగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**కొండమల్లేపల్లి, జనవరి 27 (జనంసాక్షి):**

విద్యార్థులు ప్రాథమిక దశ నుండి విజయాల పట్ల ఆసక్తి ప్రదర్శించాలని సమాజానికి చేయూతనిస్తూ సాంకేతికతను సన్మార్గంలో వినియోగించుకున్నప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీక్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని తాండూరు ఏసీడీపీవో టి. శ్రీలక్ష్మి తెలిపారు. మంగళవారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని లక్ష్యసాధనకై నిరంతరం రాజీపడకుండా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ దుండిగళ్ల అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో పోటీతత్వం అవలంబించుకొని సృజనాత్మకంగా ఉండాలని తెలుపుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయులు చూపెట్టిన మార్గాలను అనుసరించుతూ నూతన ఓరవడికి కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావాల్సింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు సహకారం చేసి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పయనించి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలిపారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భావితరాలకు పునాది వేస్తుందని ప్రతి విద్యార్థి ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనంగా ఉండాలని ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ విద్యార్థులు పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ టి. విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు కేసాని లింగారెడ్డి, వి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఎస్. శంకర్, పంగ విష్ణు, భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హన్మంతు, శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏఓ యర్రమాద గోవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు చిన్నానాయక్, నరేంద్రచారి, శేఖర్, నాగయ్య, శివ, కృష్ణ, బచ్చయ్య, వెంకటేశ్వర్లు, దీపక్, స్నేహ, లిఖిత, స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రిజర్వేషన్ల లో వచ్చిన మూడు సీట్లలో రెండు మైనార్టీలకే కేటాయించి బీసీలకు ఒక్కటే కేటాయిస్తారా

- జనరల్ సీట్లలో మైనార్టీలకు కేటాయించండి..
- నేరేడుచర్ల అభ్యర్థుల ఎంపికలో మంత్రి మౌనం విడాలి
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

వార్తా లోపలి పేజీలో

# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఐఈఎస్ శిక్షణ ఉద్యోగుల సందర్శన

## గ్రామీణ ప్రజల జీవనస్థితిగతులపై నివేదికలు

**టేకులపల్లి, జనవరి 27(జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై, ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంత ప్రజల జీవన విధాన స్థితిగతులపై ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ శిక్షణ అధికారులు తుషార్ చౌదరి, మహేంద్ర పోర్వాల్, రంజన్ కిషోర్, నీరజ్ కుమార్ శర్మ, సుమిత్ మీనా బృందం టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, శాంతినగర్ గ్రామాలలో సోమ, మంగళవారం సందర్శించారు. ఇక్కడ నివసించే రైతులతో, రైతు కూలీలతో, వలస కూలీలతో, గ్రామీణ ప్రజలతో కలిసి కూడలిలో సమావేశాలు పరుస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రజల జీవన విధాన స్థితిగతులను, సాగు చేస్తున్న పంటల వివరాలను తెలుసుకొని పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు దరి చేరుతున్నాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతం లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని నివేదికలు తయారు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, ఎంపీడీవో బైరు మల్లీశ్వరి,ఎంపీ ఓ జక్కుల లక్ష్మి గణేష్ గాంధీ,వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ముత్యాలంపాడు క్రాస్







రోడ్డు గ్రామపంచాయతీ సర్పంచ్ పూల్ బంతి,ఉప సర్పంచ్ చేతుల నగేష్ (నాగేశ్వరరావు), హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ గణేష్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తేజావత్ లఖన్,చింతలంక గ్రామ పంచాయతీ కార్యదర్శి రుబీనా, సి హెచ్ ఓ పార్వతి, ఏఈఓ శ్రావణి, రమేష్,ఏఎన్ఎం ,ఆశా వర్కర్లు తదితరలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన 15వార్డ్ బిఆర్ఎస్పార్టీ మాజీ కౌన్సిలర్ నాజియా జహంగీర్

**భువనగిరి, జనవరి 27(జనంసాక్షి)** భువనగిరి పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మాజీ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ నాజియా జహంగీర్ రహేమాన్ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం లో వల్ల పార్టీ చేరాను అని తెలిపారు. ఈ కార్యక్రమం 15 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బింగి బిక్షపతి, ఎండీ తాజ్,జిల్లా గ్రంధాలయ చైర్మన్అవైస్ చిస్తీ,కూర వెంకటేష్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గున్నారు.

## మహారుద్ర యాగానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ కి ఆహ్వానం..

### శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ఆహ్వానించిన ఏడుదొడ్ల రవన్న...

**నాంపల్లి మండలం (జనంసాక్షి)** ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు మహా చండీ యాగ ఆహ్వాన పత్రికను బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు గారికి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని రాగన్నగూడా లో శ్రీ శ్రీ రేణుక రాజ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ గారి సమక్షంలో జనవరి 28 తారీకు నుండి ఫిబ్రవరి 1 వ తారీకు వరకు జరుగు మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగానికి నాంపల్లి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు , కె టి ఆర్ గారిని. హైదరాబాద్ లోనీ నందినగర్ తన నివాసంలో కలిసి మహా చండీ యాగానికి ఆహ్వానించారు. వీరితో పాటు స్వామి రావు, బండి వెంకన్న, యన్నం మధుసూదన్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## రిజర్వేషన్ల లో వచ్చిన మూడు సీట్లలో రెండు మైనార్టీలకే కేటాయించి బీసీలకు ఒక్కటే కేటాయిస్తారా..

**నేరేడుచర్ల జనవరి 27 (జనంసాక్షి) :** నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఉన్న దాదాపు 14 వేల ఓట్లలో 7000 ఓట్లు బీసీలయే ఉన్నాయన్న విషయాన్ని మంత్రితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా పరిగణలోకి తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నేరేడుచర్ల లో మున్సిపాలిటీ లో ఉన్న 7000 ఓట్లకు గాను కేవలం మూడు వార్డులు మాత్రమే బీసీలకు రిజర్వేషన్ దక్కిందని అందులోను 11,12 వార్డులలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చి బీసీలకు కేవలం ఒక్క వార్డు మాత్రమే కేటాయించారని ఇది సరైనది కాదు అని ఆయన ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలకు బీసీ హక్కుల సాధన సమితి వ్యతిరేకం కాదని పట్టణంలోని 8 జనరల్ వార్డులలో ముస్లిం మైనార్టీలకు స్థానాలు కేటాయించాలని ప్రత్యేకంగా బీసీ వార్డులే మైనారిటీ సోదరులకు కేటాయించడం సరి కాదని ఇచ్చిన ఒక్క వార్డు కూడా అవసరం లేదని దానిని కూడా ఎవరైనా ముస్లిం మైనారిటీ దొరికితే 13వ వార్డు కూడా వారికే కేటాయించి కాంగ్రెస్ పార్టీ ఆనందం పొందాలని బీసీలు చైతన్యఓ అయితే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో బీసీలు నిర్ణయించుకుంటారని అందుకు ఇల్లిల్లు తిరిగి బీసీలను చైతన్య పరిచే బాధ్యత బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు తీసుకుంటారని అందుకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ని ధనుంజయ నాయుడు హెచ్చరించారు.. బిఆర్ఎస్ పార్టీ జనరల్ వార్డు6 బీసీ కేటాయించారని అలాగే 12,13 వార్డులు కూడా బీసీలకు కేటాయించారని ఈ విషయాన్ని మంత్రిగా మీరు గమనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు..



## సేవా దృక్పథంతో ముందుకు సాగితే - విజయాలు విద్యార్థుల సొంతం.. ఎంపీడీవో వేద రక్షిత

**కనగల్లు, జనవరి 27 (జనంసాక్షి)** సేవ దృక్పథంతో ముందుకు సాగితే విజయాలు విద్యార్థుల సొంతం అవుతాయని ఎంపీడీవో ఏ. వేద రక్షిత: అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలలో భాగంగా నాగార్జున డిగ్రీ కళాశాల విద్యార్థులు మండలంలోని దోరేపల్లి, పగిడిమర్రి గ్రామ పంచాయతీలలో వారం రోజులపాటు గ్రామంలోనే ఉంటూ ప్రజలకు గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ఓటు హక్కు, సాంఘిక దురాచారాలు, బాణమతి పై మూఢనమ్మకాల గురించి అవగాహన కల్పించారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల కు నాయకత్వ లక్షణాలతో పాటు క్రమశిక్షణ, సామాజిక భద్రత ఏర్పడుతుందని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థుల లో సేవా మనోభావం పెంపొందినప్పుడే జీవితంలో ఎదురవుతున్న సమస్యల ను ధైర్యంగా ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలను విద్యార్థులు ఒక వేదికగా ఉపయోగించుకోవాలన్నారు . అనంతరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు నర్సింగ్ కోటయ్య, వెంకట రమణారెడ్డి, కంబాలపల్లి శివరాణి, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగన రెడ్డి, సర్పంచులు బక్క ఎల్లమ్మ, నాగవెల్లి నాగమణి సైదులు, కదిరే సైదులు, అధ్యాపకులు జాజుల దినేష్, కదిరే నాగరాజు, మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, రవీందర్, ఉపసర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.




## మున్సిపల్ సమస్యల పరిష్కారానికి బీజేపీ వినతి

### నిరుపయోగంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించాలి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఇంచార్జ్ బి.ప్రతాప్, జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, మాజీ కార్యదర్శి ఎన్నం శివకుమార్ మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని స్మశానవాటికను తక్షణమే పునరుద్ధరించాలని, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృష్ణా జలాలను పట్టణానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే చేనేత కళాకారుల కోసం వినియోగంలో ఉన్న నేతబజార్ అన్యక్రాంత మైందని, దాన్ని తిరిగి చేనేత కళాకారులకు కేటాయించాలని కోరారు. నాలుగో వార్డు హస్తినాపురంలో తీవ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా ఉపయోగంలో లేని డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పేదలకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పట్టణ కార్యదర్శి ఏలే శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, చెరుకు వెంకటేష్, మాజీ సర్పంచ్ నోముల గణేష్, కొంగరి బాలనర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## తోటకూరి సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్



**భువనగిరి, జనవరి27 (జనంసాక్షి):** భువనగిరి మండలం వడపర్తి గ్రామ ఉప సర్పంచ్ బిచ్చులా మైసయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ తోటకొరి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా వారికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండవ వేసి పార్టీ లో చేర్చుకున్నారు. ఈ సందర్బంగా ఉప సర్పంచ్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు సంక్షేమ కార్యక్రమలో చూసి పార్టీ లో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, జగత్ యాదవ్, శ్రీశైలం యాదవ్ శ్రీకాంత్, బాల స్వామి,శేఖర్, షానూర్, ఆనందం, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికీ కృషి చేస్తా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జనవరి 27(జనంసాక్షి):** భువనగిరి పట్టణంలోనే ఎనిమిదో వార్డు లో గల రాంనగర్ మరియు సీతానగర్ జంకానగూడ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు బడుగు బలహీన వర్గాలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్ పట్నం మహేష్, భరత్ గౌడ్, నరేష్, సిరిపంగ నాగరాజు, గోపే శివ, కడారి నరేష్ యాదవ్, ఈఫ్తే కార్, జలీల్ వార్డ్ ముఖ్య కార్యాకర్తలు, మైనారిటీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గేదెలకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహణ



**కనగల్లు, జనవరి 27 (జనంసాక్షి):** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలం లోని పొనుగోడు గ్రామంలో గర్భనిర్ధారణ శిబిరంలోగేదెలకు గర్భకోశ నివారణ పరీక్షలన చేసి సుమారుగా 50 గేదెలకు సూడి టీకా లు వేశారు. దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక మండల వెటర్నరీ డాక్టర్ సిహెచ్ బాబు, సర్పంచ్ పులకరం అండాలు, ఉప సర్పంచ్ మార్గం సత్యనారాయణ, సూపర్వైజర్ దామెర ప్రసాద్, గోపాల మిత్రులు కర్నాటి జగత్, ఎర్రోళ్ల సురేష్‌లు ఉన్నారు.

## పని దినాల సమస్యను పష్కరించాలని బ్యాంకు ఉద్యోగుల సమ్మె




**భువనగిరి జనవరి 27 (జనంసాక్షి):** యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ బ్యాంకు ఉద్యోగుల కొరకు 5రోజులు పని దినముల కొరకు ఇచ్చిన సమ్మె పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ బిజినెస్ ఆఫీస్ భువనగిరి ఎదురుగా బ్యాంకు ఉద్యోగస్తులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వారానికి 5రోజులు పని దినములు చేయాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా 5రోజుల పని దినములు ఉన్నదని, 12వ వేతన ఒప్పందంలో ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ఆమోదించినప్పటికీ భారత ప్రభుత్వం ఇంకా ఆమోదం తెలుపకుండా జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 5రోజుల పని దినాలు డిమాండ్ పరిష్కరించి బ్యాంకు ఉద్యోగుల వరకు లైఫ్ బ్యాలెన్స్ ని సమన్వయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆఫీస్ రీజనల్ సెక్రటరీ ఎం విక్రమ్, బీసీ ఎంప్లాయిస్ రీజినల్ సెక్రటరీ పి చిరంజీవి, ఆఫీస్ అటెండెన్స్ రీజినల్ సెక్రటరీ జె. ఆంజనేయులు,ఆఫీసర్స్ కమిటీ మెంబర్స్ ఎన్ అన్వర్లాల్, సభ్యులు పాల్గొన్నారు.

## యువ సర్పంచ్ గర్దాసు విక్రమ్‌కు సన్మానం



**రామన్నపేట,జనవరి 27 (జనంసాక్షి):** ఇటీవల పంచాయతీ ఎన్నికలలో మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గా యువ నాయకుడు గర్దాసు విక్రమ్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. మంగళవారం వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం తను ప్రచురించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. వీరి వెంట యువ నాయకులు సింగన బోయిన గణేష్, సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో వీధిలైట్లు ఏర్పాటు

### టి.పి.సి.సి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని 19 వార్డులో శ్రీనగర్ కాలనీలోని వివిఎం గేట్ వెనక భాగంలో గత కొద్దిరోజులుగా ఆ బజార్లో స్ట్రీట్ లైట్ వెలగక పోవడంతో ఆ బజార్ ప్రజల కోరిక మేరకు సొంత ఖర్చులతో వీధి లైట్లను టి.పి.సి.సి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 వార్డు అభివృద్ధి కోసం మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకా రంతో వార్డులో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తానని, వార్డు అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యూసఫ్, నరసింహారావు, దాసరి కోటమ్మ, నాగమణి పాల్గొన్నారు.

## సి. ఎం. కప్ పోటీలు నిర్వహణ

**కనగల్లు, జనవరి 27 (జనంసాక్షి):** ఈనెల 29న కనగల్ హైస్కూల్లో మండల స్థాయి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేద రక్షిత: తెలిపారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడా పోటీలు జరుగుతాయని పోటీలలో పాల్గొ నే విద్యార్థులు క్లస్టర్ స్థాయిలో తమ పేర్లను నమోదు చేసుకొని 29 ఉదయం 9 గంటలలోపే కనగల్ హై స్కూల్ కుచేరుకోవాలని ఆమెతెలియజేశారు.

## మహారుద్ర యాగానికి మాజీ మంత్రి హరీష్ రావుకి ఆహ్వానం

### శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ఆహ్వానించిన ఏడుదొడ్ల రవన్న



**నాంపల్లి మండలం (జనంసాక్షి):** ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మహా చండీ యాగ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి హరీష్ రావుకి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని రాగన్న గూడా లో శ్రీ రేణుక రాజ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ సమక్షంలో జనవరి 28 తారీకు నుండి ఫిబ్రవరి 1 వ తారీకు వరకు జరుగు మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగానికి నాంపల్లి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ,మాజీ మంత్రి హరీష్ రావు గారిని. హైదరాబాద్ లోనీ.తన నివాసంలో కలిసి మహా చండీ యాగానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గతంలో ఇలాంటి యాగం కె సి ఆర్ చేశారు అని గుర్తు చేస్తూ లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ మహా యాగానికి అందరూ హాజరై అమ్మ వారి కృపకి పాత్రులు కావాలి అన్నారు అలాగే ఇంత మంచి సంకల్పంతో ,ఎంతో వ్యయ ప్రయాసలతో కోరి, ఇంత పెద్ద యాగాన్ని నిర్వహిస్తున్న మోల్లూరి నవీన్ శర్మ గారికి ,యాగ సభ్యులకి, యాగానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను . అన్నారు. వీరితో పాటు దేశ్ముఖ్, స్వామి రావు, బండి వెంకన్న, యన్నం మధుసూదన్ రెడ్డి, కోన్ రెడ్డి ఏడుకొండలు తదింతరులు ఉన్నారు.

## దాతృత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

### ఇల్లు దగ్ధమ్మైన బాధిత కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే



**నాంపల్లి మండలం (జనంసాక్షి):** నాంపల్లి మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమ్మైన బాధిత కుటుంబాలకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ఒక లక్ష యాభైవేల (150000) రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈమధ్య కాలంలో షాట్ సర్క్యూట్ కారణంగా నేరళ్లపల్లి గ్రామనికి చెందిన పొగాకు నగేష్ గారి ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు బాధితులను పరామర్శించి తక్షణ సహాయంగా ఒక్క లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ముందు ముందు కూడా వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహ రావు , సర్పంచ్ సాగర్ల యాదయ్య,ఉపసర్పంచ్ దాసరి వెంకన్న,వీరమల్ల భిక్షం,కర్నాటి లింగస్వామి, ఉడత శంకర్, వీరమల్ల శ్రీనివాస్, బచనబోయిన వెంకన్న, ఉడత మహేష్, ఉన్నారు.

## నేడు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాలెంట్ టెస్ట్

**నేరేడుచర్ల (జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ బుధవారం నిర్వహిస్తున్నట్టు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ తెలిపారు. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోని నేరేడుచర్ల మండలం,గరిడేపల్లి మండలం, పాలకీడు మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లో చదివే పదో తరగతి విద్యార్థులకు ఉదయం 10:30 గంటలకు కళాశాలలో పదో తరగతి అన్ని సబ్జెక్టుల కలిపి 40 మార్కులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మూడు మండలాలకు కలిపి మొదటి ప్రైజ్ 2016 /- రెండో ప్రైజ్ 1016/- మూడో బహుమతిగా 516 /-ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ప్రతి పాఠశాల స్థాయిలో మొదటి రెండో బహుమతి కింద మెమొంటోలు అందజేస్తామన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కలిసి మేము టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన వివరాలను తెలియజేశామన్నారు.

## విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతుల కొరకు తమ వంతుగా సహకరిస్తామని శ్రీవాసవి సేవాసమితి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మొరిశెట్టి అంతయ్య మెమోరియల్ ఎంఏఎం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను సంఘ కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25న విశేషమైన రథసప్తమి రోజున తమ సంఘం నూతన ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు.శ్రీవాసవి సేవాసమితి ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సైతం ఆర్యవైశ్యులు ముందు ఉంటారని,ఈ సంస్థ ద్వారా మొట్టమొదటిసారిగా ఎంఏఎం పాఠశాలలో మొదటి సేవా కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు.శ్రీ వాసవి సేవాసమితి ద్వారా విద్య ,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.తమ సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా బలోపేతంగా ఉన్న వారు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కుంచపర్తి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు యాకయ్య, ఉపాధ్యాయులు సుమలత, ప్రభాకర్ రెడ్డి, మహేష్, రాధిక, వెంకటేశ్వర్లు, ఉమారాణి, పద్మ సైదమ్మ ,పేర్మయ్య పాల్గొన్నారు.

## నమ్మకమైన సేవలతోనే వ్యాపారం అభివృద్ధి



**సూర్యాపేట (జనంసాక్షి):** నమ్మకమైన సేవలతోనే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల గండూరి బ్రదర్స్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు, గండూరి శంకర్ 72వ పుట్టినరోజు, గండూరి బ్రదర్స్ 23వ వార్షికోత్సవం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వస్త్ర వ్యాపారంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపుతో నమ్మకమైన సేవలను అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, ప్రధాన కార్యదర్శి సింగరికొండ ప్రదీప్, గుంటి మధుసూదన్,పాపని యాదగిరి,కర్నాటి సురేందర్, యలగందుల సుదర్శన్, దూలం నగేష్,భానుపురి చిట్ ఫండ్స్ ఎండీ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**నేరేడుచర్ల (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులగా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న నేరేడుచర్ల వ్యవసాయ అధికారి జావీద్ ని శాలువాతో ఘనంగా సన్మానించిన హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విధుల పట్ల అంకిత భావానికి నిదర్శమనమే ఈ అవార్డ్ అని జావీద్ కి జిల్లా ఉత్తమ అగ్రికల్చర్ ఆఫీసర్ గా కలెక్టర్ నుండి అవార్డు పొందండం పట్ల హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పర్టీలైజర్స్ షాప్ యాజమాన్యం కోటేశ్వరరావు, తకెళ్ళ నాగార్జున అరే శ్రీకాంత్ అమరావరుపు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

- షాపులో దొరకని యూరియా యాపులో దొరుకుతుందా
- ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



**రామన్నపేట, జనవరి 27 (జనంసాక్షి):** యాసంగి సీజన్ ప్రారంభమైనా రైతు భరోసా అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతు భరోసా అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సిరిపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమయ్యి వరినాట్లు ముగిసి 10రోజులు గడిచింది, కూలీల ఖర్చు, ట్రాక్టర్ దున్నకం,ఎరువులు మొదలగు ఖర్చుల పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక ప్రయివేటు వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పులు తెచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.సంక్రాంతికి వేస్తామన్న ప్రభుత్వం పండగ పోయి కూడా పది రోజులు గడిచిందన్నారు. వెంటనే రైతు భరోసా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. దాన్యం కొనుగోలు చేసి 50 రోజులు గడుస్తున్నా ఇప్పటికి రైతులకు బోనస్ అందడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని రాష్ట్రప్రభుత్వ తీరు మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయిందిన్నారు.రైతులకు అందించే యూరియా యాప్ లో తీసుకోవాలనే నూతన నిబంధన పెట్టడంతో రైతులకు సాంకేతికతపై అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడతారని, ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకోవాలంటే ఆర్థిక భారం మోయాల్సివస్తుందని అన్నారు.ఇప్పటికే యూరియా బయటే దొరకక రైతులు అవస్థలు పడుతుంటే కొత్త నిబంధన సరికాదని అన్నారు. షాపులో దొరకని యూరియా యాపులో ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు.రైతుల పంట సమస్యలపై, చీడ,పీడలు, సస్యరక్షణ, ఎరువు మందుల వినియోగంపై వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రైతు సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంబటి సురేందర్ రెడ్డి, కూనూరు వెంకటేశం, దాడి మల్లారెడ్డి, దాడి శుభాష్ రెడ్డి,బల్గురి ఉపేందర్, కూనూరు మల్లేశం, కందుల మధుసూదన్, చంద్రయ్య పాల్గొన్నారు.

## రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా



**కల్లూరు జనవరి 27(జనంసాక్షి):** కల్లూరు మండలంలో యాసంగి సీజన్ పంటల సాగుకు సంబంధించి రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదా బత్తుల రూప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం కల్లూరు మండలంలో ప్రైవేట్ డీలర్స్ దగ్గర 140.51 మెట్రిక్ టన్నులు . మండలంలోని ఐదు సొసైటీల పరిధిలో 106 మెట్రిక్ టన్నులు గ్రోమోర్ సెంటర్స్ లో– 53.3 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు అగ్రికల్చరల్ ఆఫీసర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతు సోదరులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## దుర్గా కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఖమ్మం, (జనంసాక్షి):** జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామ పంచాయతీ లో రామచంద్రపురం గ్రామంలో 2రోజుల క్రితం పూనెం దుర్గా భవాని అనారోగ్యం తో ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో మరణించడం జరిగింది. ఈ విషయం రామచంద్రపురం గ్రామస్తులు జిల్లా కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ కు తెలపగ, వెంటనే ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్ తో మాట్లాడి బిల్ లేకుండా దుర్గా డెడ్ బాడీ ని పంపించేవిధంగా దుద్దుకూరి యాజమాన్యాన్ని కోరారు. వారు సానుకూలంగా స్పందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. కాగా రామచంద్రపురంలో దుర్గా కుటుంబాన్ని పరామర్శించి, దుర్గా తండ్రి, మాజీ సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు ని ఓదార్చారు. దుర్గా చిన్న వయస్సులోనే మృతి చెందడం దురదృష్టం అన్నారు. దుర్గా పీజీ వరకు చదివి ఇలా కోల్పోవటం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు.దుర్గా కుటుంబానికి సంతాపాన్ని, సానుభూతి ని తెలియచేసారు. మిత్రుల సహకారంతో దుర్గా కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, జవ్వాది వీరయ్య, భూక్యా నర్సింహారావు, వార్డు సభ్యులు వేల్పుల గోపాలకృష్ణ, దొప్ప సత్యం, చింతకాయల శ్రీను, పూనెం పద్మ, ముక్తి లక్ష్మి, వాడె నర్సింహారావు, పూనెం సత్యావతి,జారే సీత,స్వరూప,ముక్తి రాజులు, ముక్తి రమేష్ బాబు, ముక్తి వెంకటేశ్వర్లు,ఈసం శివాజీ రాహుల్ పూనెం, పూనెం నవీన్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి ఘన సన్మానం

**మండల విద్యాశాఖ అధికారి ఆనందు ఉండేటి**




**అన్నపురెడ్డిపల్లి జనవరి 27 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో జనవరి 26 77వ గణతంత్ర వేడుకలలో భాగంగా భద్రాద్రి జిల్లా ఉత్తమ మినిస్టీరియల్ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట జూనియర్ అసిస్టెంట్ షేక్ మీరా సాహెబ్ ను పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. వారికి పూల దండలతో శ్యాలువతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్,సునందా రెడ్డి, శాంతకుమారి,రాజ్యలక్ష్మి,బి వెంకటేశ్వర రావు,బాలు,వసంత,ప్రమీల రాణి, సుశీల,పద్మ,మోతీలాల్,జయరాం,ప్రసాద్,శిరీష, పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకు 'వసుధ' ఆర్థిక చేయూత



**భద్రాచలం జనవరి 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కిడ్నీ క్యాన్సర్ తో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన రాసమల్ల అరవింద్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న అరవింద్ కు ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ను కోరారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు ను ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపద్యంలో భద్రాచలం కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి సీతారామరాజు చేతుల మీదుగా రూ 10 వేల చెక్కును అరవింద్ తండ్రి రాసమల్ల రాము కు అందజేశారు.

# కూలీలు లేకుండానే ఈ జి ఎస్ ఓపెన్ ఫోరం

- ఉపాధి పనుల్లో అవినీతి జరిగితే సహించేది లేదు
- డీఆర్డీవో ఏపీడీ నల్లబోతుల రవి



**బూర్గంపహాడ్ జనవరి 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవినీతి జరిగితే సహించేదిలేదని, తప్పులు జరగకుండా చూసుకోవాలని డీఆర్డీఏ ఏపీడీ నల్లబోతుల రవి హెచ్చరించారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక (ఓపెన్ఫోరం) నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీల్లో గత ఏడాది జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన లోపాలపై ఈజీఎస్ సిబ్బందిని ప్రశ్నించారు. కూలీలు పనులు చేయకుండానే మస్టర్లు వేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పంచాయతీల్లో పనిచేసిన కూలీలకు నగదు చెల్లించకపోవడంపై ఆయన సంబంధిత ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లను నిలదీశారు. మస్టర్ రోల్స్ దిద్దడం, మేట్లు ఇష్టానుసారం హాజరు వేయడం పట్ల ఆయన మండిపడ్డారు. ఈజీఎస్ పథకంలో రైతులతో నాటించిన పామాయిల్, మునగ చెట్లు క్షేత్రస్థాయిలో కనిపించకపోవడం పట్ల ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. మొక్కలు చనిపోయాయని, మునగచెట్లు కాయక పోవడంతో రైతులు తొలగించారని టెక్నికల్ అసిస్టెంట్లు ఇచ్చిన సమాధానం నమ్మశక్యంగా లేదని వారి తీరును తప్పుబట్టారు. మండలంలో 18 పంచాయతీల్లో రూ.10.39 కోట్ల పనులు జరపగా అందులో కూలీలకు రూ.8.63 కోట్లు వేతనాల రూపంలో, రూ.1.75కోట్లు మెటీరియల్ నిమిత్తం ఖర్చు చేసినట్లు ఈజీఎస్ సిబ్బంది అధికారికి వివరించారు. సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన తప్పులకు బాధ్యత వహిస్తూ ఫీల్డ్. టెక్నికల్ అసిస్టెంట్ల నుంచి రూ.39,400 రికవరీ చేయాలని ఏపీడీ ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా కూలీలు, రైతులు లేకుండా కేవలం సామాజిక తనిఖీ బృందాలు, ఈజీఎస్ సిబ్బందితో మొక్కుబడిగా ప్రజావేదిక సాగింది. ఈ ప్రజావేదికకు ఐదారుగురు సర్పంచ్లు మాత్రమే హాజరయ్యారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో విజిలెన్స్ ఆఫీసర్ రమణ, ఎస్పీఎల సురేష్, ఏబీవో అనూష, ఎంపీడీవో కుడుముల జమలారెడ్డి, ఎఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్సీఎస్‌కు ఎక్సెలెన్సీ అవార్డు




**భద్రాచలం జనవరి 27 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- స్థానిక జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖకు హ్యుమానిటేరియన్ ఎక్సెలెన్స్ అవార్డు'ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా అందజేశారు. గిరిజన సంక్షేమం ఆరోగ్య పరిస్థితిలో మెరుగుదల కొరకు ఐఆర్సిఎస్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల దృష్ట్యా ఈ అవార్డును అందుకోవడం జరిగిందని కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తెలిపారు. అంతః నివారణ రక్త నిధి కేంద్రం ఏర్పాటు మారుమూల గ్రామాలలో వివిధ రకాల రకాల వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాలు తదితర కార్యక్రమాలు, సికిల్ సెల్ తల సేమియా వ్యాధి నిర్ధారణ కార్యక్రమాల నిర్వహణను గుర్తించి ఈ ఎక్సెలెన్సీ అవార్డును ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఐటీడీఏ పీవో బి రాహుల్ ఐఆర్సిఎస్ ప్రధాన కార్యదర్శి ఏ శ్రీరాములు, డిసిహెచ్ఎస్ రవిబాబు, ఐ టి సి బిపిఎల్ వారి సహకారంతో కార్యక్రమమును విజయవంతంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జగదీష్, పాకాల దుర్గాప్రసాద్, దేశప్ప, సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, భూపతిరావు, అబ్రహం, సుధాకర్, సంజీవరావు, ఆదినారాయణ, డాక్టర్ రాజారెడ్డి, టి రాజశేఖర్, సుదర్శన రావు, వై సూర్యనారాయణ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం



**ఖమ్మం రూరల్, జనవరి 27 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పొన్నెకల్లు,ఎం. వెంకటాయపాలెం పంచాయతీ కార్యదర్శులు తిలక్ కిశోర్,శ్రీ లక్ష్మి లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ...2004లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ పనులు లేని సమయంలో పేదలు ఉపాధి హామీ పనులకు వెళ్లే విధంగా కృషి చేసి పేదల నోట్లోకి నాలుగు మెతుకులు వెళ్లే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.బిజెపి అధికారం చేపట్టిన 11 ఏళ్లలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక కుట్రలు చేసి చివరకు పేరు మార్పు చేసి పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్రకు పాల్పడిందని విమర్శించారు.దేశంలోని పేదలందరూ ఏకమై ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.లేనిపక్షంలో సంఘాలకు అతీతంగా కార్మికులందరిని ఏకం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంవీ.పాలెం సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్,పొన్నెకల్ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కత్రం ఉపేందర్,నాయకులు పొన్నం భాస్కరరావు, పొన్నం వెంకటరమణ, ఏలూరు నాగేశ్వరరావు, వరగాని మోహన్ రావు, వరగాని వెంకటయ్య,చావా నాగేశ్వరరావు,జక్కంపూడి నాగేశ్వరరావు,యండపల్లి వెంకటరామయ్య,కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,ఏపూరి వరకుమార్,డివైఎఫ్ఐ నాయకులు పొన్నం మురళీకృష్ణ,నేరెళ్ల ఉపేందర్,కొట్టే రామయ్య, పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు దినసరి వేతనం రు. 307ల పనిచేయాలి



**టేకులపల్లి,జనవరి 27(జనంసాక్షి):** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీలు ఒక్కొక్కరికి దినసరి వేతనం( కూలి )రు. 307లు వచ్చే విధంగా పనులు చేయాలని ఎంపీడీవో బైరు మల్లీశ్వరి సూచించారు. మంగళవారం మండలంలోని కొత్త తండా(జి), చంద్రు తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కొత్త తండ జి సర్పంచ్ తారాచంద్, చంద్రు తండా గ్రామ సర్పంచ్ సంతోషి ఏపీవో కాళంగి శ్రీనివాస్, కార్యదర్శులు రజిత, బత్తుల కృష్ణ చైతన్య,సాంకేతిక సహాయకులు స్వప్న, వెంకట రమణ, క్షేత్ర సహాయకులు బాలాజీ, శిరోమణి, మేట్ లు పాల్గొన్నారు.

## ముత్తగూడెం రైతు వేదికలో రైతులకు ఇన్-పుట్స్ పంపిణీ

**కూసుమంచి ఏడీఏ సతీష్**



**ఖమ్మం రూరల్, జనవరి 27 (జనంసాక్షి):** జాతీయ ఆహార భద్రత ,పోషకాహార మిషన్ (చీఖీాచీవీ) పథకం కింద పెసర సాగు చేసే రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోందని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ూణాూ) సతీష్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముత్తగూడెం రైతు వేదికలో పెసర సాగు చేస్తు న్న రైతులకు వేప నూనె, గడ్డి మందులను (కలుపు నివారణ మందులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ, అపరాల సాగులో నాణ్యమైన దిగుబడి సాధించా లంటే రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. పెసర పంటను ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే కలుపు సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం రాయితీపై గడ్డి మందులను అందిస్తోందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి (వీూూ) ఉమా నాగేశ్ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ అధికారుల సలహాల మేరకు మందులను పిచికారీ చేయాలని, సాగు ఖర్చు తగ్గించుకుని అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారులు (ూజుూం), రైతులు , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు

**సూర్యాపేట (జనంసాక్షి) :** రైతుల ఆర్థిక అభివృద్ధి,పంటలకు సరైన ధర, ప్రభుత్వ సహాయాలు సులభంగా పొందేందుకు పీఏసీఎస్ ఎఫ్ పీవో సూర్యాపేటను ఏర్పాటు చేసినట్లు పీఐసీ చైర్మన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.అంజయ్య తెలిపారు.పీఏసీఎస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వం తీసుకుంటే రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.సభ్యత్వ రుసుము 2వేల రూపాయలని తెలిపారు.ప్రభుత్వ ఈక్విటీ సహాయం కింద ఒక్క సభ్యత్వానికి మరో 2 వేల రూపాయలు లభిస్తుందన్నారు. పంటల కొనుగోలు,అమ్మకాల్లో మెరుగైన ధరలు,తక్కువ ధరలకు విత్తనాలు, ఎరువులు,ఇన్ పుట్ వంటి సదుపాయాలు లభిస్తాయని అన్నారు.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ,నిల్వ, రవాణా, మార్కెటింగ్ సౌకర్యాలు ఉంటాయని తెలిపారు.ఎఫ్పీఓలో సభ్యత్వం తీసుకునేందుకు ఆధార్ కార్డు జీరాక్స్,పట్టా పాస్ బుక్ జీరాక్స్, 2 పాస్ ఫోటోలు, 2వేల రూపాయల సభ్యత్వ రుసుము చెల్లించాలని అన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం..

## మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం



**చండూరు జనవరి 27 (జనంసాక్షి):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.అభ్యర్థుల సౌకర్యార్థం వార్డులగా వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ వివరించారు.

**నామినేషన్ కేంద్రాల వివరాలు**

**1,2,3 వార్డులకు:** మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్.4 నుండి 10 వార్డులకు: పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేందుకు, 1 నుండి 3 వార్డులకు మున్సిపల్ ఆఫీస్ లోనూ, 4 నుండి 10 వార్డులకు పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లోనూ ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిషనర్ వెల్లడించారు.